

## నేడు చమర్తి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రాజంపేట, మేజర్ న్యూస్:** నేడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యాలయం ఆవరణంలో రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు టిడిపి రాజంపేట టౌన్ మరియు రూరల్ అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు,గన్నే సుబ్బ నరసయ్య నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు, ప్రతి ఒక్కరూ పాల్గొని రక్త దానం చేసి మరొకరికి ప్రాధానంగా మారాలని ఆయన కోరారు.


# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 23 జనవరి 2025 : పేజీలు 8




# ఐసిఐసిఐ బ్యాంక్ సేవలు అభినందనీయం

## -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూర



**రామాపురం మేజర్ న్యూస్:** కంప్యూటర్ ల్యాబ్ ను ఉపయోగించుకొని డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. బుధవారం ఉదయం రామాపురం మండలంలోని ఆదర్శ పాఠశాలలో... ఐసిఐసిఐ బ్యాంకు వారు కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా అందించిన నిధులతో ఏర్పాటు చేసిన 20 కంప్యూటర్లు గల కంప్యూటర్ ల్యాబ్ ను మరియు ఆస్ట్రానమీ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రస్తుతం మనం కృత్రిమ మేధ తో పోటీపడే ప్రపంచంలో ఉన్నామని, అందువల్ల డిజిటల్ నైపుణ్యాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఐసిఐసిఐ బ్యాంకు వారు తమ నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను మరియు ఆస్ట్రానమీ లాబ్ను విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని వృద్ధిలోకి రావాలన్నారు. ఐసిఐసిఐ బ్యాంకు వారు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఏపీమోడల్ పాఠశాలకు ల్యాబ్ లను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయ మన్నారు. తాను చదువుకునేటప్పుడు ఇలాంటి అవకాశాలు లేవని ఇప్పటి విద్యార్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని సరిగ్గా ఉపయోగించుకుంటే గొప్ప స్థాయికి వెళ్ళవచ్చని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ను మరియు మొబైల్ ఫోన్లను మంచి విషయాలకు మరియు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయోగించుకోవాలని, సోషల్ మీడియాను ఉపయోగించవద్దని సూచించారు. అనంతరం పాఠశాలలో అన్ని వసతులు బాగున్నాయా లేదా అని విద్యార్థులను అడగగా అన్ని వసతులు బాగున్నాయని వారు జవాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి, ఐసిఐసిఐ బ్యాంకు రాయచోటి శాఖ మేనేజర్ ఏసుదాసు, తదితరులు పాల్గొన్నారు.

# యేటిగడ్డ పల్లిలో బయటపడ్డ శ్రీ మహావిష్ణువు రాతి విగ్రహం



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ ఏటిగడ్డ పల్లె సమీపంలో గత రెండు రోజుల క్రితం పొలం ట్రాక్టర్తో దున్నుతుండగా రెండు దేవత విగ్రహాలు బయటపడి సంచలనం కాగా నేడు ఏకంగా మహావిష్ణువు అవతార పురుషుడి విగ్రహం బయటపడడంతో మండలంలో ఈ వార్త సంచలనంగా మారింది. బుధవారం మొన్న దొరికిన రెండు విగ్రహాల పొలంలో మరో మారు ట్రాక్టర్ తో స్థానిక కౌలు రైతులు దున్నుతుండగా శ్రీ మహావిష్ణువు రాత్రి విగ్రహం బయటపడింది. దీంతో కోటకొండ పంచాయతీ పరిధిలోని జనాలు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారి విగ్రహాన్ని దర్శించి పూజలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న తాసిల్దారు హరికుమార్, ఎస్ఐ లోకేష్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని బయటపడిన శ్రీ మహా విష్ణు అవతార పురుషుడి విగ్రహాన్ని పరిశీలించారు. రాతి విగ్రహాలు బయటపడిన పొలాన్ని ఎవరు దున్నరాదని ఆ కౌలు రైతులకు ఆదేశించారు. విగ్రహాలు లభించిన ప్రాంతంలో పురాతన ఆలయ అవశేషాలు ఉంటాయని ఇంకా పలు వివరాల పరిశీలన కోసం పురావస్తు శాఖ అధికారులకు పిలిపించి విగ్రహాల పరిశోధన తోపాటు ఆ ప్రాంతంలో పురాతన అవశేషాలను గుర్తించడానికి చర్యలు చేపడతామని తహసీల్దారు విలేకరులకు తెలిపారు. సుమారు మూడు అడుగుల ఎత్తు గల శ్రీ మహావిష్ణు అవతార పురుషుడి రాతి విగ్రహం బయటపడిన విషయం తెలుసుకున్న మండలంలోని పలువురు కోటకొండకు చేరుకొని స్వామివారి విగ్రహాన్ని దర్శించి తరలివస్తున్నారు. ఏదేమైనా పురావస్తు శాఖ అధికారులు నిశితంగా త్రవ్వకాలు జరిపితే పురాతన ఆలయ అవశేషాలు తోపాటు ఆ ప్రాంత విశిష్టత గురించి బయటపడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు చెప్పుకుంటున్నారు.

# రాజంపేట స్పెషల్ జూడిషియల్ మేజిస్ట్రేట్‌ని కలిసిన పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** ఉమ్మడి అన్నమయ్య జిల్లా రాజంపేట స్పెషల్ జూడిషియల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్‌ని మర్యాదపూర్వకముగా కలిశారు బుధవారం నాడు రాజంపేట కోర్ట్ నందు డాక్టర్ పసుపులేటి శంకర్‌కి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పసుపులేటి విశ్వనాథ్ పసుపులేటి నాగేంద్ర విజయ్ రంగాప్రసాద్ పసుపులేటి వెంకటరమణ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మిట్స్ విద్యార్థులచే ఎఫ్ఎఫ్ఎఫ్ 3డి ప్రింటర్ల అభివృద్ధి ప్రక్రియ

**- అందించిన కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో చివరి సంవత్సరం విద్యార్థులు ఫ్యూజ్డ్ ఫిలమెంట్ ఫ్యాబ్రికేషన్ (ఎఫ్ఎఫ్ఎఫ్) 3డి ప్రింటర్లకు అనుగుణంగా ఎక్స్‌ట్రూషన్ ప్రక్రియ ద్వారా 3డి ప్రింటింగ్ ఫిలమెంట్‌లను విజయవంతంగా తయారు చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రూపశ్రీ ఓజా మార్గదర్శకత్వంలో రూపొందించబడిన ఈ ప్రాజెక్ట్ స్థిరమైన మరియు ఖర్చుతో కూడుకున్న 3డి ప్రింటింగ్ పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను పరిష్కరిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఎస్.ఆదిల్, వై.చైతన్య కుమార్,వై.ధనేష్ రెడ్డి,యు.జయసూర్య మరియు వి.పీ మహేంద్రల విద్యార్థుల బృందం విఫలమైన మరియు విస్మరించబడిన 3డి -ముద్రిత భాగాలు వంటి రీసైకిల్ చేయబడిన పాలిమర్ వ్యర్థాలను అనగా ప్లాస్టిక్ నీటి సీసాలు,ప్లాస్టిక్ సంచులు మొదలైనవి ఉపయోగించి ఫిలమెంట్‌లను తయారు చేయడంపై దృష్టి సారించారు. రంగులలో ఎరుపు,తెలుపు మరియు నలుపుల ద్వారా క్రమబద్ధీకరించబడిన ఈ పదార్థాలను ముక్కలు చేసి,ఫ్యూజ్డ్ ఫిలమెంట్ ఫ్యాబ్రికేషన్ (ఎఫ్ఎఫ్ఎఫ్ 3డి) ప్రింటర్‌లకు అనువైన అధిక నాణ్యత ఫిలమెంట్‌లను సృష్టించామని విద్యార్థులు తెలిపారు. ఇందులో ఉపయోగించిన పదార్థాలను పునర్వినియోగ ఫిలమెంట్‌లుగా రీసైక్లింగ్ చేయడం ద్వారా ల్యాండ్‌ఫిల్ ప్రభావాన్ని తగ్గించడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల కలిగే తీవ్రమైన పర్యావరణ ఆందోళనను ఈ ప్రాజెక్ట్ పరిష్కరిస్తుందన్నారు. అధిక-నాణ్యత ఫిలమెంట్ ఉత్పత్తిని నిర్ధారించడానికి ఎక్స్‌ట్రూషన్ ఉష్ణోగ్రత,శీతలీకరణ సమయం మరియు వ్యాసం స్థిరత్వం వంటి కీలక పారామితులను బృందం పరిశోధించింది. మెకానికల్ రీసైక్లింగ్ పద్ధతులను ఉపయోగించి,ఈ ప్రాజెక్ట్ కొత్త 3డి ప్రింటర్ ఫిలమెంట్‌ల తయారీలో ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి పొందే మరియు తిరిగి ఉపయోగించుకునే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఇళ్ళు,కార్యాలయాలు,విద్యాసంస్థలు మరియు పరిశ్రమలలో 3డి ప్రింటర్‌లకు పెరుగుతున్న డిమాండ్‌తో ఈ చొరవ విభిన్న అనువర్తనాల కోసం ఫిలమెంట్ తయారీ పద్ధతుల పురోగతికి దోహదం చేస్తుందని,ఈ ప్రాజెక్టు ఫలితాలు 3డి ప్రింటింగ్ అప్లికేషన్ల కోసం ఫిలమెంట్ ఉత్పత్తి సామర్థ్యం మరియు విశ్వసనీయతను పెంచుతూ స్థిరమైన అభివృద్ధిని నొక్కి చెబుతున్నాయన్నారు. ఈ పరిశోధన విద్యార్థుల ఆవిష్కరణ పట్ల అంకితభావం మరియు ప్రపంచ పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ తయారు చేసిన విద్యార్థులను తయారుచేసిన విద్యార్థులు,అధ్యాపకులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# కన్నులపండుగలా బసినికొండ దర్గా ఉరుసు ఉత్సవాలు

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని బసినికొండ అబదాల్ హుస్సేన్ దర్గా నందు ఉరుసు మహోత్సవాలు అత్యంత జరిగాయి. ఇందులో భాగంగా గంధ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమానికి మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మరియు పెనుగొండ సర్దార్ తాజ్ బాబా,యువనాయకులు జునైద్ అక్బర్,బసినికొండ దర్గా సజ్జాద్ పర్వేజ్ అబదాల్ హుసేని,తబ్రేజ్ బాబా,టిడిపి రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం రఫీ,యువ నాయకులు ఎస్.ఎం.తవుఫిక్, గౌస్ బాషా,సబీర్ అహ్మద్,సయ్యద్ గౌస్ మరియు ఇతర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అబ్దుల్ గారి శిష్యులు మరీదులు,మురుషదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది బసినికొండ దర్గ ఉరుస ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ అని,అదే స్ఫూర్తితో ఈ ఏడాది బ్రహ్మాండంగా ఉరుసు ఉత్సవాలు నిర్వహించారని కితాబునిచ్చారు. ఈ ఉరుసుకు దేశం నలుమూలల నుండి ముస్లిం మతపెద్దలు,దర్గా పీఠాధిపతులు హాజరై తమ అమూల్యమైన ఉపన్యాసాలు ఇవ్వడం జరిగిందన్నారు. మసీదులు,దర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,బసినకొండ దర్గా అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం ఎస్.ఎం రఫీ మాట్లాడుతూ ఈ ఏడాది ఉరుసు ఉత్సవాలు కన్నుల పండుగలా జరిగాయని,ఈ ఉత్సవాలని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.


# మరమ్మత్తులకు నోచుకోని బోరులు, చేదబావులు

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు పంచాయతీ పరిధిలోని 10 బోర్లు, ఐదు చేద బావులు మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా ఉన్నాయి. దీనివల్ల పట్టణంలో తాగునీటి కొరత ఏర్పడింది. బోర్లలోను చేద బావులను తగినన్ని నీరు ఉన్నప్పటికీని పాలకవర్గాలు పట్టించుకోలేదు. సుమారు 70 సంవత్సరాలకు మునుపు అప్పటి పంచాయతీ అధికారులు 8 ప్రాంతాలలో త్రవ్వించారు. వాటిలోని నీటిని తోడుకోవడానికి అనుకూలంగా ఏర్పాటు చేశారు అప్పటిలో జనాభా తక్కువగా ఉండటం తోను చేద బావులలో మీరు సమృద్ధిగా ఉండడంతో నీటి కొరత ఏర్పడలేదు. జనాభా పెరగడంతో పంచాయతీకు ఆదాయం కూడా పెరిగింది. 20 సంవత్సరాలలో 50 బోర్లు ఏర్పాటు చేశారు. వీటిలో పది బోర్లు మరమ్మత్తులకు నోచుకోలేదు. వాటిలో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీని అవి నిరుపయోగంగా ఉన్నాయి. పాత బస్టాండు వద్ద ఉన్న చేదబావిని ప్రస్తుత సర్పంచ్ హబీబ్ భాష మూసివేసి ఆ స్థలాన్ని విశ్రాంత మిలిటరీ ఉద్యోగులకు దానం చేశారు. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న చేదబావిని పూడిపించి అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయించారు. కటుకాల వీధిలో ఉన్న బావిని కూడా ఆ వీధి వారు మూసివేశారు. గాంధీ వీధిలో రెండు బావులు , ప్రకాశం వీధిలో ఒక బావి నిరుపయోగంగా ఉన్నాయి. చెత్తాచెదారంతో బావిలో నీరు కలుషితమయ్యాయి. ఈ బావులలో పూడిక తీసి నీటిని శుద్ధం చేస్తే అవి తాగునీటికి ఉపయోగపడతాయి. కటుకల వీధిలో ఉన్న బోరు, ఆర్టీసీ నల్లగుట్ట లో ఉన్న బోరు, బస్టాండ్ ఆవరణంలో పంచాయతీ కాంప్లెక్స్ ఆనుకుని ఉన్న బోరు, కోటపల్లి లో రోడ్డు పక్కన ఉన్న బోరు, లైబ్రరీ క వెళ్లే దారిలో ఉన్న బోరు నిరుపయోగంగా ఉన్నాయి. ఇవన్నీ ఈ బోర్లన్నీ, బావులు మరమ్మత్తులు, పూడికలు తీయించడానికి పాలకవర్గానికి తీరుబాటు లేదు. గత ఆరు నెలలకు మునుపు పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గురు మోహన్ గ్రేడ్ వన్ అధికారిగా చెప్పుకుంటున్న ఆయన పంచాయతీ అభివృద్ధిపై శ్రద్ధ చూపకుండా ఆయన మరమ్మత్తులకు నోచుకోని బావులు బోర్లపై చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# మదనపల్లి ఏరియా ఆసుపత్రిని కాపాడే బాధ్యత తీసుకుంటా

– నెలలోపు పూర్తిస్థాయి వైద్యులు,సిబ్బందిని నియమిస్తాం – ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ఏరియా ఆసుపత్రిని కాపాడే బాధ్యత తీసుకుంటానని మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ బాషా పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి,సిపిఎం నాయకులకు పూలమాల వేసి అభినందనలు తెలిపారు.అనంతరం షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు,పుంగనూరు నియోజకవర్గాల్లో సుమారు 12 లక్షల మంది ప్రజలకు విశిష్టమైన సేవలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రిని ప్రయివేట్ పరం కానివ్వమనన్నారు. తిరుపతిలోని స్విమ్ హాస్పిటల్ కంటే ఎక్కువగా మదనపల్లి ఆసుపత్రిలోనే అవుట్ పేషంట్లు వస్తున్నారని,ప్రతి రోజు 20,30 శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని అభివర్ణించారు.ఘన చరిత్ర కలిగిన మదనపల్లి ఆసుపత్రి కోల్పోతే చరిత్ర క్షమించదని,కాపాడుకోవడంలో ముందు బాగాన ఉంటానని,నెల రోజుల్లో ఆసుపత్రిలో ఖాళీ పోస్టులను భర్తీ చేపించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రైవేటుపరం చేసే అంశంపై కూటమి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, దీనిపై వాస్తవాలను ప్రజలకు వివరిస్తామన్నారు.ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్తాన న్నారు.రేపు నెలలోవైద్య శాఖ మంత్రి మదనపల్లికి రానున్న నేపథ్యంలో అఖిలపక్ష నాయకులందరితో ఆయన సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వఆసుపత్రిఆవశ్యకతనువివరిద్దామని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం తరహాలో అడ్డగోలు నిర్ణయాలు, ఉండవన్నారు.ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజలకు కూలంకషంగా వివరిస్తామని స్పష్టం చేశారు.

# మైనార్టీలకు అండ దండ సీఎం చంద్రబాబు నాయుడు

– ఉపాధి కోసం రాయితీ రుణాలకు పచ్చ జెండా – హర్షం వ్యక్తం చేసిన గుల్జార్ భాష



**రాజంపేట టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మైనార్టీ రాయితీ రుణాలకు పచ్చ జెండా ఊపారు. మైనార్టీ వర్గాల వారు ఉపాధి పొందేందుకు వీలుగా రాయితీ రుణాలను ఈ ఏడాదికి గాను 326 కోట్ల రూపాయలతో 49 218 మంది మైనార్టీలకు లబ్ధి చేకూరనున్నదని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాజంపేట నియోజకవర్గం అధ్యక్షులు గండికోట గుల్జార్ భాష ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో రాయితీ మొత్తము .152.50కోట్లు కాగా యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి అంతే మొత్తము అనగా 152.50 కోట్లు రుణంగా ఇస్తారు. ఈ సందర్భంగా గుల్జార్ భాష మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా మైనార్టీల అభివృద్ధికి గానీ మైనార్టీల యువతను ప్రోత్సహించుటకు రుణాలు గాని విదిలించలేదన్నారు. కూటమి ప్రభుత్వములో చంద్రబాబు నాయుడు బిజెపితో భాగస్వామ్యం అయినా కూడా ఇంత పెద్ద మొత్తము రాయితీ రుణాలకు పచ్చ జెండా ఊపినందుకు సంతోషము వ్యక్తం చేశారు. రుణ పథకాలు వర్తించే యూనిట్లు...1..కిరాణా ,పాన్ ,చికెన్ మటన్ ,పండ్ల దుకాణాలు, కూరగాయల అమ్మకం, ఎలక్ట్రికల్ మరమ్మత్తులు, సైకిల్ షాపులు తదితర. యూనిట్లు.2. ఏసీ ,ఫ్రిడ్జ్ మరమ్మత్తు ఆటోమొబైల్స్ స్పేర్ పార్ట్స్ బ్యాటరీ సర్వీసింగ్ అండ్ సేల్స్. చెప్పుల షాపులు.3. ఆటోమొబైల్. సెక్టారు ట్రాన్స్పోర్ట్ సెక్టార్ ఫ్యాబ్రికేషన్ కు సంబంధించిన అన్ని యూనిట్లు..4.ఆటోమొబైల్ యూనిట్లు జనరిక్ మెడికల్ షాపులు ఫిట్నెస్ సెంటర్లు.5. ఫ్యాషన్ డిజైనింగ్ టైలరింగ్ బోటిక్. 6.ఈవెంట్ మేనేజ్మెంట్ మరియు ఫిజియోథెరపీ శిక్షణఈ సందర్భంగా రాజంపేట మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి గౌరవ సభ్యులు చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# బి.కొత్తకోట తహశీల్దారుగా మహమ్మద్ అజారుద్దీన్ బాధ్యతలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండల తహసిల్దారుగా మహమ్మద్ అజారుద్దీన్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈయన గతంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి.టిగా పనిచేసే వారు.ఇక్కడ ఇంచార్జ్ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ అన్సారిని బి.కొత్తకోట డిప్యూటీ తహశీల్దారుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ సాధారణ బదిలీలలో భాగంగా ఎఫ్ఏసి తహసిల్దారుగా బాధితులు చేపట్టడంజరిగింది.అలాగేమండలంలోరైతులు,భూసమస్యలను పరిష్కరించడానికితనవంతు కృషి చేస్తానన్నారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి శ్రేయస్సు కోసం పని చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# నిరుపేదల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటం

– మదనపల్లి ధర్మాస్పత్రిని ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదు – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ హెచ్చరిక



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నిరుపేదల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని,మదనపల్లి ధర్మాస్పత్రిని ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు.మదనపల్లి జిల్లా ఆసుపత్రిని ప్రైవేట్ పరం చేయకూడదని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఆసుపత్రి ఎదుట అఖిలపక్ష పార్టీలతో కలిసి సామూహిక దీక్షలు చేపట్టారు.ఈ దీక్షకు బుధవారం షేక్ రెడ్డి సాహెబ్ బుధవారం సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన మదనపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.ప్రతిరోజు 1200 నుండి 1500 మంది పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి ఇక్కడికి వస్తుంటారన్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోలేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న పేదలకు ఉచిత వైద్యం దూరం చేసేనిర్ణయాలుమంచిది కాదన్నారు.పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యనిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం,అందుకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వరంగ సంస్థలనుకార్పొరేట్లకుదారాదత్తం చేస్తోందని,అదే విధానాన్ని ఏపీలోనూ అమలు చేయాలని చూస్తోందని,టిడిపి జనసేన నాయకులు దీనిని గ్రహించాలని సూచించారు.విశాఖ ఉక్కుకు రూ.11,404 కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం,గతంలో కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉక్కు పరిరక్షణకు చేసిన పోరాటాలు, కేటాయించిన నిధులను మర్చిపోయినట్లు ఉందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ పరం చేయాలని చూస్తే సహించేది లేదని,అఖిలపక్ష పార్టీలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# 876 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మక జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా బుధవారం మందపల్లి, కొల్లవారి పల్లి గ్రామపంచాయతీ లోని వివిధ గ్రామాల పాడి పశువులకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని డాక్టర్ కే భాగ్యవతి తెలిపారు. గ్రామాల్లోని ఆవులు, గేదెలు, ఆవు దూడలకు, గేద దూడలకు 2860 నటల నివారణ మందులు తాపించడం జరిగిందన్నారు. గర్భ కోసం చికిత్సలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రాజేంద్ర, ఆనంద్ బాబు, భాను తదితరులు పాల్గొన్నారు

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న జెడిఎ బి చంద్రనాయక్






**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమం టి. సుండుపల్లి-3 రైతు సేవా కేంద్రం పరిధిలోనిపెద్దమాదిగపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా గౌరవ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బి. చంద్ర నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జేడీఏ గారు మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో రైతు సోదరులందరూ కూడా ఈ పంట నమోదు సంబంధిత ఆర్.ఎస్.కే సిబ్బంది దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఈ కేవైసీ కూడా కచ్చితంగా చేయిం చుకోవాలని తెలియపరిచారు. వాటి యొక్క ప్రయోజనాలను కూడా తెలియపరచడం జరిగినది.ముఖ్యంగా రైతు సోదరులను ఉద్దేశించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలియపరిచారు. మరియు పంటలలో ఆశించే చీడపీడలు తెగుళ్ల యొక్క ఉద్రితినిఎన్‌పిఎస్ఎస్అనే యాప్ ద్వారా తెలుసుకొని వాటియొక్కనివారణచర్యలను కూడా చేపట్టవచ్చునని తెలియపరచడం జరిగినది. క్షేత్రస్థాయిలో ఈ ఎన్ పిఎస్ఎస్ యాప్ యొక్క పనితీరును కూడా పరిశీలించడం, అదేవిధంగా ఈ రబీ సీజన్లో ఉలవ పంట యొక్క సూపర్ చెక్ రికార్డును కూడా క్షేత్రస్థాయిలోకి వెళ్లి తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మహబూబ్ బాషా, వెంకట మోహన్ వ్యవసాయ అధికారి (టెక్నికల్) జెడిఎ కార్యాల యం, ఆర్ ఎస్.కే సిబ్బంది ముకుంద, రామకృష్ణ, ఏపీసీయన్ ఎఫ్ సిబ్బంది రామాంజులు, రైతులు, గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# డాక్టరేట్ అందుకోబోతున్న మల్లు సుబ్బనరసారెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి గత 13 సంవత్సరాలు నుండి సంఘము ద్వారా చేసిన సేవలకు గాను తెలంగాణ రాష్ట్రంలోని ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ద్వారా జనవరి 25 తేదీన డాక్టరేట్ అందుకో బోతున్నారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ఉపాధ్యక్షులు వాహిద్, కోశాధికారి నరసింహులు మాట్లాడుతూ సమాజ సేవలో విభిన్న ప్రతిభావంతులు ఎవరికి సాటికారని మాయొక్కసంఘ సేవలను గుర్తించి “డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ అవార్డు” మా అధ్యక్షులు సుబ్బనరసారెడ్డి ప్రకటించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ డాక్టరేట్ అవార్డు మా అధ్యక్షునికి రావడం వలన మరింత బాధ్యత మాపై పెరిగిందని తెలిపారు. అదేవిధంగా మాయొక్క సేవాకార్యక్రమాలకు సహకరించిన సంఘ సభ్యులకు, దాతలకు, శ్రేయోభిలాషులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం నందు సంఘ వాలంటీర్ మురళి పాల్గొన్నారు.

# భాజపా రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడిగా సాయిలోకేష్ ఎన్నిక



– ఏకగ్రీవంగా ఆమోదించిన బీజేపీ నాయకులు,కార్యకర్తలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బిజెపి రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షుడిగా సాయి లోకేష్ రెండో సారి ఎన్నికయ్యారు.మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీ నందు గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర నాయకులు బ్రహ్మం,అంకాల రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షుడిగా మరోసారి సాయి లోకేష్ కు అవకాశం కల్పిస్తూ ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సందర్భంగా రాజంపేటపార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యల్లంపల్లె ప్రశాంత్ మాట్లాడుతూ సాయి లోకేష్ సేవలు పార్టీకి మరింతఅవసరమన్నారు.గతంలో జిల్లా అధ్యక్షుడిగా సాయి లోకేష్ సమర్థవంతంగా పనిచేశారని గుర్తు చేశారు. దీంతో మరోసారి ఆయనకు బాధ్యతలు అప్పగిం చాలని నాయకులు, కార్యకర్తలు నిర్ణయిం చుకోవడం జరిగింద న్నారు. ఆయన సారధ్యంలో రాజంపేట పార్లమెంట్ జిల్లా పరిధిలో భారతీయ జనతా పార్టీని బలీయమైనా శక్తిగా తయారు చేస్తామన్నారు.అనంతరం అధ్య క్షుడు సాయి లోకేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోసారినన్ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకు న్నందుకు పార్టీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు.నాయకులు,కార్యకర్తలకు ఏ అవస రం వచ్చినా అండగా ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోరాజంపేటపార్లమెంట్ప్రధాన కార్య దర్శిఆకుల కృష్ణమూర్తి,పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్,నాయకులురామిరెడ్డిగారి పల్లె రమ ణారెడ్డి,పిల్లస్వామినాయక్,వరదారెడ్డి నారదరెడ్డి, కోసూరి భవాని,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాగుణం,ఆపదలో ఆదుకునే నైజం జునైద్ అక్బరీ సొంతం

– టిడిపి నాయకులు నాగూర్ వలి కితాబు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా అడుగు జాడల్లో నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా తేదేపా యువ నాయకుడు జునైద్ అక్బరీ గుర్తింపు తెచ్చుకున్నారని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు.జునైద్ అక్బరీ పుట్టినరోజుని పురస్కరించుకుని మంగళవారం రాత్రి ప్రవీణ్ రాయల్ తదితరులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నార న్నారు. అదేవిధంగా ప్రజలతో మమేకమవుతూ, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ,ఆపదలో ఆదుకునే మనస్తత్వం యువనాయకుడు సొంతమన్నారు. అనంతరం ప్రవీణ్ రాయల్ మాట్లాడుతూ జునైద్ అక్బరీ ఎంతో ఉన్నత చదువులు చదివి ప్రజా సేవకు కావడానికి తన తండ్రికి చేదోడు,వాదోడుగా ఉండడం శుభసూచికమన్నారు.యువకులను రాజకీయంగా ప్రోత్సహిస్తూ అనేక సలహాలు, సూచనలు ఇస్తూ ఉత్సాహపరుస్తుంటారన్నారు.అతి



చిన్న వయసులోనే ప్రజల ప్రశంసలు అందుకున్న జునైద్ అక్బరీ భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి



– వైద్యులకు ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా ఆదేశం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మదనపల్లి ఎమ్మెల్యే డాక్టర్‌లకు ఆదేశాలు చేశారు. ఇందులో భాగంగా ఆయన ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి,డాక్టర్లు వారి పనితీరు,వైద్యం ఎలా అందిస్తున్నారో పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆసుపత్రిలో డాక్టర్ల కొరత మరియు సిబ్బంది కొరతపై చర్చిం చారు.ఈ సమస్యలు త్వరగా పరిష్కరిం చడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్య కుమార్‌తో మాట్లాడి, డాక్టర్ల నియామకాలు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఇక మందుల కొరత విషయంలో కూడా ఆయన చర్చలు జరిపారు. ప్రస్తుతం,ఆసుపత్రిలో మందులు కొరత తక్కువగా ఉన్నాయని పేర్కొ న్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడిసిన్ అధికారితో మాట్లాడి,మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి 11 లక్షల మందులను పంపించాలని నిర్ణయించారు.ఎమ్మెల్యే మందుల సంఖ్యను 30 లక్షలకు పెంచాలని కోరారు.ఈ అభ్యర్థనను అంగీకరించి,మందులు మాత్రల కొరతను తొలగిం చి,ఆసుపత్రికి కావలసిన సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులు మందులు అన్ని సరిగ్గా నిర్వహిస్తారని, పేషంట్లకు అన్ని విధాలుగా మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తారని తెలిపారు. అదే విధంగా ప్రతిరోజు 1600 మంది దాకా రోగులు ఆసుపత్రికి వచ్చి వివిధ రకాల వైద్య సేవలు పొందుతున్నారని,వారికి ప్రభుత్వం వైద్యంపై నమ్మకాన్ని కలిగించాలన్నారు.ప్రజలకు ఈ అంశం గురించి తెలియజేస్తూ,ఆసుపత్రిని ఉత్తమంగా నిర్వహించాలని ఆయన సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నవీన్ చౌదరి,కమలామర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ యదేచ్ఛగా రోడ్డు పనులు



**రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు టౌన్ నందు లక్ష్మీప్యారైజ్ ఎదురుగా రోడ్డు నిర్మాణం అక్రమంగా సాగుతోంది. ఈ రోడ్డు నిర్మాణం వల్ల సమీప స్థ లం యజమానులు నష్టపోతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి సమీప స్థల యజమానులు గౌరవ హైకోర్టు నుంచి ఆర్డర్ పొందినప్పటికీ కూడా కోర్ట్ ఆర్డర్ను సైతం లెక్కచేయకుండా అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టడం విడ్డూరము. గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు రోడ్డు నిర్మాణానికి, సర్వే జరగలేదు కాంట్రాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎంపీడీవో నాగార్జున తదితరులు ఈ రోడ్డు నిర్మాణానికి అత్యుత్సాహం ప్రదర్శించి, కలెక్టరు ఆదేశాలను, గౌరవ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను కూడా లెక్క చేయకుండా నిర్మాణం సాగి స్తున్నారు. ఈ విషయం గురించి పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ బాల నరసింహులును ప్రశ్నిం చగా ఆ స్థలంలో రోడ్డు నిర్మాణాన్ని ఆపు దళ చే యించామని చెప్పారు. అయినప్పటికీ అక్కడ రోడ్డు నిర్మాణంజరుగుతుంది.ఇందుగురించి స్థల యజమా ని ప్రసాద్ తమకు న్యాయం జరగాలని బుధవారం రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంలో జిల్లాస్థాయి ఉన్నతాధికా రులు తక్షణం స్పందించి జిల్లా జాయింట్ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను, గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను పరిగణలోకి తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆయన ఆవేదన చెందారు.




# అక్రమ కట్టడాలను తొలగించిన మున్సిపల్ అధికారులు

**నేటి దిన పత్రిక వార్త స్పందన**




**రాజంపేట, రూరల్ మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణంలో విచ్చల విడిగా ఎక్కడపడితే అక్కడ అక్రమ కట్టడాలు చేపట్టుకొని వ్యాపారాలు చేసుకోవడం ఎక్కువైంది. దీనిపై సూర్య దినపత్రికలో దర్జాగా కాలువ కబ్జా అన్న శీర్షిక కథనాన్ని ప్రచురించడంతో ఇందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో రోడ్లపై, కాలువలపై అక్రమంగా వేసుకున్న కట్టడా లను వారి హద్దుల వరకు జెసిబి లతో తొల గింపచేశారు.వారికి తగిన జరిమానాలను కూడా విధించారు. పట్టణంలో ఏ వ్యాపార స్తులైన వారికి సూచించిన మేరకే నిర్మాణాలు నిర్మించుకొని వ్యాపారాలు ఇతరత్రావి నిర్వహించుకోవాలని కాలువలపై రోడ్లపై కి వచ్చి అక్రమకట్టడాలుచేపడితే వారిపై తగిన చర్యలు తీసుకొని కేసులో నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ ముని లక్ష్మి, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ సురేష్, నాగేంద్ర , టౌన్ ప్లానింగ్ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా హైందవ శోభాయాత్ర



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్టించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా భారీ శోభ యాత్ర ను నిర్వహించారు.బుధవారం రాజంపేటలోని మన్నూరు ఎల్లమ్మ గుడి నుండి మెయిన్ రోడ్డు ఆర్ఎస్ రోడ్డు మీదగా రైల్వే స్టేషన్ శ్రీరాముడు గుడి దగ్గర వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ శోభాయాత్ర అయోధ్యలో బాలరాముడు విగ్రహ ప్రతిష్టించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా హిందూ బంధువులు అందరూ కలిసి జై శ్రీ రామ్ అంటూ నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ వందేమాతరం నినాదం చేసుకుంటూ పెద్దఎత్తునఆనందకోలాహలం తో శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రాజంపేటలోని హిందూ బంధువులందరూ పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రామాపురం మేజర్‌న్యూస్:** రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కార నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, క్షేత్రస్థాయిలో పరిశీలి ంచారు. మండలంలో ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన కొన్ని అర్జీలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా బుధవారం ఉదయం రామాపురం మండలములోని చిట్లూరు గ్రామంలో జిల్లాకలెక్టర్శ్రీధర్చామకూరిఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారాల గురించి రామాపురం మండల తహశీల్దార్ కు తగు సూచనలు చేశారు.



# అమిత్ షాను మంత్రివర్గం నుండి తొలగించాలి

## తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతాం





కడప, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి అధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలిలో పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి, పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల కుమార్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు, జైబాపు,జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడప నగరం లో నిర్వహించిన ర్యాలి లో పాలగొన్న జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, పులివెందుల నియోజ కవర్గ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి, జిల్లాలోని అన్నీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగం పై దాడులు, జాతీయ నాయకులకు అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని ప్రతి పౌరునికి తెలియాలని ఉద్దేశంతో ఈ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని, అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకులు తూపల్లి రాజారెడ్డి,సాయి, వినయ్ కుమార్, ప్రసాద్, షణ్ముక్, ప్రమోద్, బాబు, కుమార్, మోహన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేషనల్ రోడ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ





బద్వేల్, మేజర్‌న్యూస్: నేషనల్ రోడ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా పునరుత్పాదక పవన మిల్లులు వారి ఆధ్వర్యంలో బుధవారం బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐలు సత్య నారాయణ, రవి కుమార్, సిబ్బంది విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కాలేజీలలోని విద్యార్థులతో కలిసి బద్వేల్ పోలీస్ స్టేషన్ నుండి సిద్ధవటం రోడ్‌లోని ఆర్టీసీ బస్టాండ్ వరకు ట్రాఫిక్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ గురించి అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడుహెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపడం, మోటార్ వాహనాలలో ప్రయాణించేటప్పుడుసీట్ బెల్ట్ ధరించాలని అదేవిధంగా ప్రతి వాహనదారుడు ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించడం పైన పలు సూచనలు ఇచ్చారు. అవగాహన ర్యాలీ అనంతరం బద్వేల్ నాలుగు రోడ్ల సెంటర్ నందు మానవహారంగా ఏర్పడి ప్రజలకు మద్యం తాగి డ్రైవ్ చేయడం మృతికి ఆహ్వానమని రోడ్డు భద్రత నియమాల గురించి బద్వేల్ పోలీస్ శాఖవారు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ రవికుమార్ పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్స్ విద్యా సంస్థలు ప్రిన్సిపాల్ సిబ్బంది పునరుత్పాదక పవన మిల్లులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన..

బద్వేలు నాలుగురోడ్ల కూడలిలో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమని అర్బన్ సీఐ రాజగోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థినీ , విద్యార్థుల నాలుగో రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు అదేవిధంగా వాహనదారులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ రాజగోపాల్, ఎస్సైలు సత్యనారాయణ, రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూరోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన అధికారులు

### ముద్దనూరు మండల్ మీట్



ముద్దనూరు మేజర్ న్యూస్: వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పనులను ఇక్కడి మండల స్థాయి అధికారులు మండల సర్వసభ్య సమావేశంలో సభ ముందుకు వచ్చి వివరించి చెప్పారు. బుధవారం ముద్దనూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని సభా భవనంలో ముద్దనూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ముద్దనూరు మండల ఉపాధ్యక్షురాలు వెన్నపూస పుష్పలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, కార్యక్రమాలను ఇక్కడి మండల స్థాయి అధికారులు సభ ముందుకు వచ్చి వినిపించారు. ఆయా శాఖల పరంగా జరిగిన అభివృద్ధికి సంబంధించి ప్రగతి నివేదికలతో మండల మీట్ కు హాజరై వివరించి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బొందల కుంట ప్రాదేశిక నియోజకవర్గం లో కొత్త చెరువులు, కుంటలను ఏర్పాటు చేసి నీటి వనరులను కల్పించాలని బొందలకుంట కుంట ఎంపీటీసీ సభ్యుడు వెంకటసుబ్బయ్య సభలో కోరారు. అలాగే ముద్దనూరు నుండి బోందలకుంట, బడుగు వారి పల్లె ,ఆరవేటి పల్లె, దేనేపల్లి, మంగపట్నం మీదుగా కొండాపురానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని, ఈ బస్సు కొండాపురం నుంచి తిరిగి ఈ గ్రామాల మీదుగానే ముద్దనూరుకు వచ్చేటట్లు బస్ సర్వీస్‌ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై ఎంపీడీవో ముకుంద రెడ్డి మాట్లాడుతూ అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు బుధవారం ఇక్కడ జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలకు మున్సిపాలిటీ నీరు వాడరాదు

## మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మునిసిపాలిటీ సరఫరా చేసే త్రాగునీరును ఇంటి నిర్మాణాలకు వాడరాదని నీటిలో తగు మోతాదులలో క్లోరిన్ వుండటం వలన ఇంటి నిర్మాణాదారులు ఈ నీరు వాడటం వల్లత్వరగా మీరు గృహనిర్మా ణం చేపట్టినవి త్వరగా పాడవుతాయి అన్నారు. చాలా మంది ప్రజలు పురపాలక సంఘం ద్వారా అందించే త్రాగునీరు మునిసిపాలిటీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణ పనులకు , స్లాబ్, క్యూరింగ్ మరియు ఇతర నిర్మాణ పనులకు వాడుతున్నారుఅని . మున్సిపాలిటీలోని ప్రజలకుబ్రహ్మ సాగర్ నుండి మునిసిపాలిటీ ద్వారా అందించే త్రాగునీటి లో తగు మోతాదులో క్లోరిన్ వుండడం వలన సదరు నీటిని స్లాబ్, క్యూరింగ్ ఇతర ఎలాంటి నిర్మాణ పనులకు వాడిన ఇనుము,సిమెంట్ తదితర వాటితో రియాక్షన్ జరిగి ఇంటి నిర్మాణాలు త్వరగా పాడవుతాయిఅని అదేవిధంగా నిర్మాణం చేపట్టిన స్లాబ్ పెలుసులు ఉడిపడటం, గోడలు నెలలుగా చీలడం జరుగుతుందన్నారు. నీరు సరఫరా చేయు సిబ్బంది నిత్యం తిరుగుతూ ప్రజలకు పై విషయాల అవగాహన కల్పించి ఎవరైతే అట్లు కనెక్షన్ తీసుకుని ఇంటి నిర్మాణాలకు వాడుతున్నారు వాటిని గుర్తించి తక్షణమే ఆ కుళాయి కనెక్షన్ లు తొలగించాలన్నారు. తొలగించక పోతే సిబ్బంది ఇంటి యజమానిపైవారిపై చట్టపరమైన కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. నీటి సరఫరా చేయు సిబ్బంది తరచుగా క్లోరిన్ టెస్ట్ చేస్తూ అవసరమైన జాగ్రతలు తీసుకుంటూ ఉండాలన్నారు. మునిసిపాలిటీ వాటర్ ట్యాంక్ లు ప్రతి నెల సిబ్బంది ద్వారా శుభ్రం చేస్తూ నాణ్యమైన క్లోరినేషన్ వాటర్ ను అందజేయవలెను సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని నీరు వదిలే టైమింగ్ తెలియజేయాలని వీధులలో నీరు వదిలేటప్పుడు ఒకే టైమింగ్ మెయింటైన్ చేయాలని తెలియజేశారు. అక్రమ కుళాయిలు అన్నీ కూడా తక్షణమే రెగ్యులర్ చేయించాలని చేయించుకొని పక్షంలో కుళాయిలు తొలగించా లని సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా ప్రజలందరు కూడా సకాలంలో నీటి పన్నులు తో పాటు అన్ని రకాల పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయనవిజ్ఞప్తి చేశారునీటి పన్నులు చెల్లించని మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇవ్వడం జరుగుతున్నది.స్పందించక పోతే ఛార్జ్ షీట్ ఫైల్ చేయడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునుఅని హెచ్చరించారు. అదేవిధంగా ప్రిన్సిపాలిటీ విడుదల చేసే త్రాగునీరుని అనవసరంగా వృధా చేయకూడదని ఆన్నారు. అదేవి ధంగా మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా నీటిసర ఫరాలో అంతరాయం కలిగితే నేరుగా తమ దృష్టికిలి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి



వేముల, మేజర్ న్యూస్: వేముల మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఏడీఏ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.అందులో భాగంగా బుధవారం ఉదయం వేముల మండల పరిధిలోని స్థానిక వేముల రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ అసిస్టెంట్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ.డి.ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వేముల మండలంలో రబి సీజన్లో 3524 మంది రైతులు10815 ఎకరాలలో పంట నమోదు చేయించుకున్నారని,3524 మంది రైతులలో 2087 మంది రైతులు మాత్రమే ఈకేవైసీ చేయించుకున్నారు అని తెలిపారు. ఇప్పటివరకు వేముల మండలంలో 59% మాత్రమే ఈకేవైసీ పూర్తి అయినట్టు ఆయన తెలిపారు. మిగిలిన రైతులు కూడా త్వరగా ఈకేవైసీ చేపించుకోవాలని సూచించారు.అనంతరం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వేరుశనగ పంటను పరిశీలించారు.వేరుశనగ పంటలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించడానికి నూతన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు వ్యవసాయ అసిస్టెంట్లు మరియు రైతులు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

**అన్ని సంపదలోకెల్లా విద్యా సంపద గొప్పది**
**ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: విద్యాలయాలు విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే ఆ విద్యకు సార్థకత ఉంటుందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. స్థానిక శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో తులసిరెడ్డి, రామకృష్ణ మఠం ఉపాధ్యక్షుడు సన్నివాసానంద స్వామి, ఎస్ఐ తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ అన్ని సంపదలోకెల్లా విద్యా సంపద గొప్పదని, నైతిక విలువలు లేని విద్య సమాజానికి ప్రమాదకరమని తెలిపారు. నైతిక విలువ లేని విద్య సప్త మహాపాతకమన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి పాఠశాలను ప్రారంభించారన్నారు. పిల్లలకు బాల్యం నుంచే సేవగుణం కలిగే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని స్వామి సన్నివాసానంద ఉద్భవించారు. అలాగే చిన్నప్పటి నుండి అబద్ధాలు చెప్పకుండా నిజాలు చెప్పే అలవాటును పిల్లలకు నేర్పాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ వెల్లడించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రమణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మదీనా దస్తగిరికి సన్మానం



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందులలోని మదిన దస్తగిరి నివాసంలో వైసిపి రాష్ట్ర నూర్‌బాషా అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన మదీనా దస్తగిరి కి పూల మాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు..మదీనా దస్తగిరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో భాద్యతలు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి శెట్టిపల్లె రఘురామ్ రెడ్డి కి మరియు జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ గత కాలంలో పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం చేసిన కృషి కంటే ఇప్పుడు ఎక్కువ ఉత్సాహంతో పార్టీ బలోపేతం కోసం పార్టీ విజయం కోసమే సర్వసత్తుల పని చేస్తానని పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి కార్యకరి కార్యకర్తలతో మమేకమై మా నాయకులతో కల్పించి వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ అలాగే జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేసేంతవరకు నా శాయశక్తులా కృషి చేస్తానని మాట ఇస్తున్నాను.. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా జమ్మలమడుగు నూర్ భాషా సంఘం వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ దస్తగిరి సురేంద్ర నీకేంది పదవి పదవి కాకపోయినా రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రా మరియు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# గ్రామాలలో వరి పంటను పరిశీలించిన వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి




వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఇసుకపల్లి, సి కొత్తపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన వల్లూరు మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమలాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి వరి పంటను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించరు, వరిలో ఆకుముడత కాండం తొలుచు పురుగు ఆశించినట్లయితే, అసిఫాటట్ 1.5 గ్రాములు లేదా కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు ఒక లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు, వరి పంట వేయదలచినవారు దుక్కిలో ఎకరాకు 20 కేజీల జింక్ సల్ఫేట్ మూడు పంటలకు ఒకసారి కచ్చితంగా వేసుకోవాలి అన్నారు, అదేవిధంగా వరి నాటిన పొలంలో జింకు దాతు లోపము గుర్తించినట్లయితే చిలేటెడ్ జింకు 1 గ్రాము మరియు యూరియా 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి, అదేవిధంగా 19-19-19 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసిన పంట పెరుగుదల బాగా ఉంటుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు సురేఖ, రైతులు చిలుమూరు వెంకట సుబ్బారెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న మద్దిక పుల్లారెడ్డి, మాచునూరు మీనాక్షి రెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలోని మాడపూరు పంచాయతీకి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మద్దిక పుల్లారెడ్డి కామసముద్రం గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు నీటి సంఘం అధ్యక్షుడు మాచునూరు మీనాక్షి రెడ్డి ఇరువురు బుధవారం బద్వేల్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సమక్షంలో రూ. లక్ష చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ పార్టీలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారికి సముచిత స్థానం ఉంటుందని తెలిపారు మద్దిక పుల్లారెడ్డి, మాచునూరు మీనాక్షి రెడ్డి ఇరువురు టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు అనంతరం మద్దిక పుల్లారెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో కార్యకర్తలు కోటి పైగా ఉన్నటువంటి రాజకీయ పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ ఒక్కటే ఉందన్నారు టిడిపిలో కార్యకర్తలను తమ సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇరువురికి ఆయన ధన్యవాదాలు తెలిపారు మీనాక్షి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు ఏ రాజకీయపార్టీ కూడా కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయలేదని తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి కార్యకర్తలకు భరోసా ఇచ్చిందన్నారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డి, మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రొండా చంద్రశేఖర్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ కిచెన్స్ ఏర్పాటు ప్రాంతాల పరిశీలన : కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వంటశాలలు**



జమ్మలమడుగు మేజర్ న్యూస్: ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు కానున్న ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) ప్రాంతాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చిరుకూరి పరిశీలించారు.బుధవారం జమ్మలమడుగు మండలంలోని దేవగుడి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్మించిన వంట శాల గదులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ వంట గది ప్లాన్, ఎగ్జిక్యూటివ్ ఏజన్సీ తనని కలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్నారు వసతులు ఏ విధంగా ఉన్నాయని స్కూల్ హెడ్మాస్టర్ ని అడిగి తెలుసుకున్నారు. అక్కడ వున్న స్కూల్ విద్యార్థినీలతో మాట్లాడి జిల్లా కలెక్టర్ బాగా చదవాలని సూచించారు.అనంతరం జమ్మలమడుగు మండలంలోని మొరగుడి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో వంటశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వంట మాస్టర్ తో ఆయన మాట్లాడుతూ.. వంట చేయడం ఎప్పుడు ప్రారంభిస్తారు ఎన్ని గంటలకు అయిపోతుంది పిల్లలకు ఎన్ని గంటలకు వడ్డిస్తారని ఆరా తీశారు. కూరగాయలకు ఎంత ఖర్చు అవుతుంది, ఎన్ని సిలిండర్లు నెలకు అవుతున్నాయి పిల్లలకు భోజనాల ప్లేట్స్ రాగిజావాకు వాడే గ్లాసులను పరిశీలించారు. కట్టెల పొయ్యి వల్ల విద్యార్థులను ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. అనంతరం ఉపాధ్యాయుల స్టాఫ్ రూమ్ పరిశీలించారు. మొరగుడిలో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు కానున్న మోడల్ కిచెన్ ప్రాంతాన్ని పరిశీలించారు.అనంతరం జమ్మలమడుగు మండలంలోని పతేంగే రామన్న రావు పిఆర్ హైస్కూల్ మరియు ఇంటర్ కాలేజ్ వంటశాలను పరిశీలించారు. గతంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు ప్రస్తుతం ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని అధ్యాపకులకు సూచించారు.అనంతరం జలవనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం శాఖ జివిఎస్ఎస్ విభాగం ప్రాంతంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు గల సానుకూలతలను పరిశీలించారు. జమ్మలమడుగు శివారులోని గవర్నమెంట్ పాలిటెక్నికల్ కళాశాల ను పరిశీలించారు. ఈ కళాశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్లేస్మెంట్స్ ఏ విధంగా వస్తున్నాయి వంటి అంశాలపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న ఎలక్ట్రిక్ మిషన్ ల్యాబ్, స్కిల్ హబ్ లను పరిశీలించారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మూడు నెలలు ఆరు నెలల కోర్సులు,వర్క్ షాప్ లో నిర్వహించి ఉపాధి కల్పించాలన్నారు. అలాగే విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి సోలార్ ప్యానల్ ఇన్స్టాలేషన్, జనరల్ టెక్నీషియన్లు గా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ,డ్వామా పిడి విజయ్ కుమార్, జమ్మలమడుగు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబుల్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు తిరుపాల్ రెడ్డి బావమరిది ఓబుల్ రెడ్డి అనారోగ్యం కారణంగా మరణించారు అట్లూరు మండల వైసిపి అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ద్వారా సమాచారం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధా వెంటనే వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ పరంగా అండగా ఉంటామని వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి, చౌటపల్లి రాజారెడ్డి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు క్యాంటీన్ సూపర్ మార్కెట్ వసతులు కల్పించాలి



వేంపల్లి, మేజర్ న్యూస్ : ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలోని విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు క్యాంటీన్ సూపర్ మార్కెట్ వంటి నిత్యవసర సరుకులు అందుబాటులో లేక ఒకపక్క విద్యార్థులు మరో పక్క ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కడప జిల్లా కో కన్వీనర్ దాదా పీర్ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అధికార యంత్రాంగం ఉందా ఉంటే ఎందుకు ఇంత నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు కావాల్సిన వస్తువులు, చిన్న పిల్లలకు కావలసిన పాలు వంటి పదార్థాలు అందుబాటు లేకపోవడం వల్ల తల్లి తండ్రులు పడుతున్న బాధలు అధికారులకు ప్రత్యేకంగా చెప్పాలా అంటూ మండిపడ్డారు ఎందుకు ట్రిబుల్ఐటీ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు జిల్లా స్థాయి అధికారులు ప్రభుత్వ పాలకులు రాష్ట్రస్థాయి అధికారులు ప్రభుత్వ పాలకులు స్పందించి సూపర్ మార్కెట్లు క్యాంటీన్ ఏర్పాటు చేయాలని విద్యార్థుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పట్ల వారి అవసరాల పట్ల బాధ్యత వహించాలని ట్రిబుల్ ఐటీ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్టాఫ్ తరపున ఆమ్ ఆద్మీపార్టీ తరపున రహమతుల్లా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

# జాతీయస్థాయికి ఎంపికైన పోరుమామిళ్ల టైక్వాండో క్రీడాకారులు

## అభినందించిన ఎస్సై కొండారెడ్డి



పోరుమామిళ్ల, మేజర్న్యూస్: తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం నందు ఈనెల 27 28 మరియు 29 తేదీలలో జరుగు జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు పోరుమామిళ్ల నుండి నలుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. బాలుర విభాగంలో అబ్దుల్ అజిద్, వి చరణ్, బాలికల విభాగంలో లోక్షిత, సాయి ప్రీతిలు ఎంపికైనట్లు తెలిపారు. పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి క్రీడాకారులను అభినందించి ఆయన మాట్లాడుతూ మహిళలపై సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడాలి అని అన్నారు. జాతీయస్థాయిలో పథకాలు సాధించి రాష్ట్రానికి, సొంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు ఉస్మాన్, సుభాన్,గోవర్ధన్, ఆంజనేయులు సీనియర్ క్రీడాకారులు రోషన్, కాశి బాబాలు పాల్గొన్నారనీ మాస్టర్ తెలిపారు.

# నిత్యాన్నదన పథకానికి విరాళం



చక్రాయపేట మేజర్న్యూస్: గండి క్షేత్రం లో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి దాతలు 50 వేలు విరాళంగా ఇచ్చారు.అన్నమయ్య జిల్లా కలకడ మండలం దేవులపల్లికి చెందిన పోలితి అంజనకుమార్ ఆయన సతీమణి మేనకా దేవీలు 50,116ల నగదును ఆలయ అధికారులకు అందజేశారు. వారికి కండువాతో సన్మానించి స్వామి వారి దర్శనం చేయించారు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో గండి క్షేత్రం మాజీ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి ,ఆలయ సిబ్బంది మురళీ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ సుధాని సన్మానించిన సుందర్ రామిరెడ్డి, నాగేశ్వరరావులు




గోపవరం, మేజర్న్యూస్ : వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షుడు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా సేవాదళ్ అధ్యక్షుడుగా శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సెక్రటరీగా నాగేశ్వర్రావు నియమంప బడ్డ సందర్భంగా బద్వేల్ నియోజక వర్గ శాసనసభ్యురాలు డా.దాసరి సుధని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. నూతనంగా నియంపబడిన వీరిని ఎమ్మెల్యే అభినందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షం లో పార్టీ పదవులు ముళ్ళ కిరీటం లాంటివి అని కావున పార్టీ ఇచ్చే ఆదేశాలు పాటిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తిరిగి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, వైస్ చైర్మన్ సాయి కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు రాములు, మున్సిపల్ జె.సి.యస్ కన్వీనర్ యద్దా రెడ్డి, కౌన్సిలర్స్ బండి చెన్నయ్య, పార్టీ సీనియర్ నాయకులు పల్లె సుబ్బారెడ్డి, దుద్దుకురు సత్యనారాయణ, 17 వార్డ్ కౌన్సిలర్, ఆయా వార్డు ఇన్చార్జిలు చెన్నక్రిష్ణ రెడ్డి, బాబు, జె.సి.యస్ కన్వీనర్ పుల్లయ్య, నాయకులు రఘురాంరెడ్డి, ఉప సర్పంచ్ రవి,సుబ్బారెడ్డి ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

# నాక్లో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా దర్జీ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం



పులివెందుల, మేజర్న్యూస్ : నేషనల్ అకాడెమి ఆఫ్ కన్స్ట్రక్షన్, ఆంధ్రప్రదేశ్ వారు పులివెందుల లోని నాక్ ట్రైనింగ్ సెంటర్ నందు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ఆధ్వర్యంలో కొత్తగా దర్జీ శిక్షణా కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ శిక్షణకు 25 మంది లబ్ధిదారులు హాజరవుతున్నారు. శిక్షణ అనంతరం వీరికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ధ్రువీకరణ పత్రం మరియు ఉపకారవేతనం తోపాటు టూల్ కిట్ అందించబడుతుంది. నాక్ నందు ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన ద్వారా ధోబీ చాకలి కార్పెంటర్(చెక్కపని), తాపీ మేస్త్రి మరియు బార్బర్(మంగలి) లబ్ధిదారులకు కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమానికి దరఖాస్తు చేసుకొని ధ్రువప్రతం కలిగిన వారు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కావాలని తెలిచేస్తున్నాం. అంతే కాకుండా ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు అయిన వారికి మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించటం జరుగుతుంది. కావున పులివెందుల పట్టణ మరియు పరిసర ప్రాంతాలవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము. మరిన్ని వివరాలకు పులివెందుల లోని నాక్ శిక్షణా కేంద్రాన్ని సంప్రదించగలరు.

# ముగిసిన సప్తహాం



పులివెందుల, మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణ పరిధి లోని గీతా మందిరంలో ఈ నెల 16 నుంచి నిర్వహించిన ఏడు రోజుల ఘట్టాలతో నిర్వహించి బుధవారం భాగవత సప్తాహం ముగింపు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హెడ్మాస్టర్ సివి రాఘవరెడ్డి చే ఉష పరిణయం పై ప్రవచన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగవత పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిల ప్రతిభ



పులివెందుల, మేజర్న్యూస్ : పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు నందిని, జోష్ణ మైసూర్ లో 16 నుంచి 22 వరకు జరిగిన నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంపులో పాల్గొన్నారు. వీరు డ్రాయింగ్, గేమ్స్, కల్చరల్ యాక్టివిటీస్ లో పాల్గొన్నారు. నృత్యము మరియు ఇతర ప్రదర్శనలో ప్రతిభ కనపరచినందుకు మెమెంటో లను బహుకరించారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.బి. శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్.యు.శ్రీనిత, శ్రీనివాసులు రెడ్డి అభినందించారు.ఈ క్యాంపులో వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని వారి జీవన విధానాలను, సంస్కృతులను పరస్పరము తెలుసుకొనుట ద్వారా భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉందని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర,డాక్టర్.సి.బాల నారాయణ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

## ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు

చెన్నూరు, మేజర్న్యూస్: ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు అన్నారు. మండలంలోని దిగువ తెలిపిన గ్రామ పంచాయతీలలో 23న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చెన్నూరు,24న బయనపల్లి అంగన్వాడి కేంద్రంలో, 27న ఉప్పరపల్లి అంగన్వాడి కేంద్రంలో,28న గుర్రంపాడు అంగన్వాడి కేంద్రంలో, 29న బలసింగనపల్లి అంగన్వాడి కేంద్రంలో,30న శివాలపల్లి అంగన్వాడి కేంద్రంలో 31న రామనపల్లి అంగన్వాడి కేంద్రాలలో ఏర్పాటు చేయనున్న ఆధార్ శిబిరాలలో అందివ్వనున్న ఆధార్ సేవలను ఆయా గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ ఆధార్ కేంద్రాలల్లో వేలు ముద్రల అప్ డేట్, 6 సంవత్సరాలలోపు చిన్నారులకు నూతన ఆధార్ కార్డులు ఉచితంగా నమోదు చేయడం, ఆధార్ కార్డులో తప్పులు సరిదిద్దడం,చిరునామా మార్పు,మొబైల్ నెంబర్కు ఆధార్ నెంబర్ లింకింగ్ తదితర సమస్యలను ఆయా కేంద్రాలకు వచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు.కావున మండల ప్రజలు ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కోరారు.

# గ్రామాలలో పశు వైద్య శిబిరం




యర్రగుంట్ల, మేజర్న్యూస్ : మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరం పశు వైద్య అధికారులు నిర్వహించారు.పశువులకు వివిధ రకాల చికిత్సలు నిర్వహించి సంబంధిత సూదులు,నివారణ మందులు ఇచ్చామని పశు వైద్యులు తెలిపారు. గేదలకు ఎద సూదులు గర్బ కోశ చికిత్సలు నిర్వహించామన్నారు. యర్రగుంట్ల ఏ బి హెచ్అసిస్టెంట్ డైరెక్టర్ డా.మునెయ్యా,పొట్లదుర్తి వైద్యులు జ్యోతి, చిలమకూరు వైద్యులు మహేశ్వర్ రెడ్డి సహాయక సిబ్బంది పాల్గొన్నారు.




## ఉద్యోగుల ఆరోగ్యవంతమైన జీవితం సంస్థాగత విజయానికి కీలకం : డాక్టర్ జి.దుర్గా ప్రసాద్

**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క తుమ్మలపల్లె యూనిట్ సంస్థాగత విజయానికి ఉద్యోగుల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ "ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి చిట్కాలు" అనే అంశంపై సాంకేతిక ప్రసంగాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురంలోని కిమ్స్ సవీరా సీనియర్ వైద్యాధికారి డాక్టర్ జి.దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ప్రఖ్యాత కన్సల్టెంట్ యూరాలజిస్ట్ మరియు మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స నిపుణుడు,డా.ప్రసాద్ అనంతపురంలో అధునాతన వైద్య విధానాలకు చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు. బంగారు పతక విజేత మరియు ప్రాంతం యొక్క మొదటి ప్రభుత్వ వైద్య కళాశాల పూర్వ విద్యార్థి, అతని పని అతనికి విస్తృతమైన ప్రశంసలను సంపాదించింది. తన ప్రసంగంలో, డాక్టర్ ప్రసాద్ కార్యాలయంలో సురక్షితమైన ఆరోగ్య కరమైన జీవనశైలిని నిర్వహించడానికి అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా సమతుల్య అలవాట్ల యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, ఈ అభ్యాసాలు వ్యక్తిగత శ్రేయస్సు మరియు వృత్తిపరమైన ఉత్పాదకత రెండింటికీ ఎలా దోహదపడతాయో హైలైట్ చేశారు. 70వ డిఎఇ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో భాగంగా విపిన్ కుమార్ శర్మ పరిచయ ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. డాక్టర్ హరిదీప్ డాక్టర్ దుర్గా ప్రసాద్ ప్రొఫైల్‌ను సమర్పించారు, దాని తర్వాత చీఫ్ మేనేజర్ (ఈ/పి/ఏ) సోంజోయ్ ఛటర్జీ నుండి బొకెట్‌ను అందించారు. శ్రీ సుమన్ సర్కార్, జనరల్ మేనేజర్ (మిల్లు), మరియు శ్రీ కిషోర్ భగత్,డి జి ఎం (మైన్)/ హెచ్ ఓ డి సహా సీనియర్ అధికారులు, ఉద్యోగుల కోసం ఆరోగ్య స్పృహతో కూడిన కార్యక్రమాల ప్రాముఖ్యతను ప్రతిధ్వనిం చారు. డా. దుర్గా ప్రసాద్‌ను యుసిఐఎల్ సీనియర్



అధికారులు డిఎఇ ప్లాటినం జూబ్లీ మెమెంటో మరియు శాలువాతో సత్కరించారు. డా.హిమ బిందు ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. ప్రముఖులు పి. శ్రీహర్ష, అమ్జద్ అలీ, విజయ్ కుమార్, ఎల్. రాజేష్, టిసిఎస్ రెడ్డి, గోపీనాథ్ దాస్, జైసింహా రెడ్డి, ఎన్వి రెడ్డి, గణేష్ శంకర్, వాసుదేవ్ రెడ్డి, అభిజ్ఞాన్, సురేష్, చంద్రకళ, వై. అశ్విని, విలియం క్యారీ, మెత్యానంద్, నాగేంద్ర, అశోక్ రెడ్డి, రాఘవేంద్ర, శ్రీధర్ రెడ్డి, రామ్ ప్రసాద్. ఆరోగ్యం మరియు శ్రేయస్సు యొక్క సంస్కృతిని పెంపొందించడానికి, ఉద్యోగుల సంక్షేమానికి ఒక ప్రమాణాన్ని ఏర్పరచడానికి సంస్థ యొక్క నిబద్ధతను ఈ చొరవ నొక్కి చెప్పింది.




## చేపల పెంపకంతో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి

– ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



**జమ్మలమడుగు (కొండాపురం) మేజర్‌న్యూస్:** కొండాపురం మండలంలోని గండికోట వెనుక జలాలులో చేపలు విడుదల చేపల పెంపకంతోనే మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రాష్ట్ర జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి అన్నారు.బుధవారం ఫిషరీస్ డాక్టర్ శాంతి అధ్యక్షతన గండికోట డ్యాంలో చేప పిల్లలను విడుదల చేశారు. తొలుత గంగమ్మ తల్లికి ఎమ్మేల్యే ఆదినారాయణ రెడ్డి పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేశారు. చేప పిల్లలు ఎంత ఉత్పత్తి జరిగితే అంతమేర మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని, తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు.కుల వృత్తిదారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆదినారాయణ రెడ్డి అన్నారు. సీఎం కృషి వల్ల చేప పిల్లల విడుదల కార్యక్రమం చేపట్టామని చెప్పారు. 450000 చేప పిల్లలు ను వదిలిపెట్టినప్రాంతంలోట్లు ఫిషరీస్ అధికారులు తెలిపారు.చేపల వేటకు వెళ్లేవారు ప్రతి ఒక్కరూ బీమా సౌకర్యం కల్పించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్లపై మోటర్ బైకులు - ట్రాఫిక్ కు అంతరాయం

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో ఉన్న హెచ్ డిఎఫ్ బ్యాంకు సమీపంలో రోడ్డుపై మోటర్ బైకులు పెట్టడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. పులివెందుల రోడ్డులో టి షాపులు ఉండడంతో ప్రజలు గంటల కొద్ది టి షాపుల్లో కూర్చొని రోడ్లపై వాహనాలు పెట్టడంతో అటు ఇటు వెళ్లే వాహనాలకు అడ్డంకిగా మారింది. కొన్ని సందర్భాల్లో అ ప్రాంతంలో వాహనాలపై వెళ్లే వారికి ప్రమాదాలు జరిగాయి. ఎక్కువగా పులివెందుల రోడ్డులో వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. అలాగే పాఠశాల వాహనాలు కూడ తిరుగుతున్నాయి. అలాంటి రహదారిలో రోడ్డుపై వాహనాలు పెట్టడంతో తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు వాహనాలు రోడ్డుపైనే ఉంటాయి. పోలీసులు ఇప్పటికైనా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# నేడు మోరీయా ప్రార్థన మందిరం ప్రారంభం



వేంపల్లె, మేజర్ న్యూస్ :మండలంలోని కుమ్మరాంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన మోరీయా ప్రార్థన మందిరాన్ని గురువారం ప్రారభిస్తున్నట్లు మందిరం నిర్వహకురాలు రత్నకుమారి, భాస్కర్ రావులు ఒక ప్రకటనలో తెలిపారు. మోరీయా ప్రార్థన మందిరాన్ని ప్రారంభించేందుకు హైదరాబాద్ కు చెందిన హెబ్రోన్ దైవ సేవకులు మత్తయి, కడపకు చెందిన దైవ సేవకులు ఆనంద్ రాజ్‌లు విచ్చేస్తున్నట్లు చెప్పారు. మోరీయా ప్రార్థన మందిరం ప్రారంభం అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరుగుతుందని చెప్పారు. అందరి సహకారంతో ప్రార్థన మందిరాన్ని నిర్మించినట్లు చెప్పారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన వారందరికి భోజన సౌకర్యం కూడ కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.


# నెరవేరిన ముఖ్యమంత్రి హామీ

### పారిశుధ్య కార్మికులకు లక్ష రూపాయల నగదు బహుమతిని అందించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



కడప, మేజర్‌న్యూస్ : పారిశుద్య కార్మికుల కృషిని గౌరవిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుద్య కార్మికులకు నగదు బహుమతిని బుధవారం తన ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ... మైదుకూరు మున్సిపాలిటికి చెందిన పారి శుద్య కార్మికులు పి.అమ్ములమ్మ, జి. చెన్నమ్మ, యం.గంగాధర్..లు విలువలు పాటిస్తూ విధులపట్ల అంకిత భావంతో సమాజ శ్రేయస్సుకు ఎంతో విలువైన సేవలందిస్తున్నారన్నారు. ప్రతి రోజు ఉదయం 5.30 గంటలకే విధులకు హాజరై మైదుకూరు రోడ్లు, టౌన్, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం జరుగుతోంది. వీరి కృషి, పట్టుదలను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18 న మైదుకూరు సభలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుద్య కార్మికులకు మూడు లక్షల నగదు బహుమతిని ప్రకటించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఈ హామీని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆ ముగ్గురు పారిశుద్య కార్మికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మూడు లక్షల నగదు (చెక్కు రూపంలో) బహుమతిని అందించారు. తమ సేవలను గుర్తించినందుకు పారిశుద్య కార్మికులు ముఖ్యమంత్రికి, కలెక్టరు కు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జేసి అదితి సింగ్, మైదుకూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల టు కదిరి రోడ్డు మార్గాన కొలువైయున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం ఆలయ నిర్వాహకులు షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన ఆలయంలో గణపతి పూజ నవగ్రహ పూజ కలిశారాధన అభయాంజనేయ స్వామికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తూ అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ విగ్రహం తో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు షరీఫ్ మాట్లాడుతూ అభయ ఆంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, వాటిలో భాగంగా అన్నదాన కార్యక్రమ దాత బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి. ఎస్ ఆర్ సుబ్బారెడ్డి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాలకు ముఖ్యదాతగా నిలిచి భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని, వారి కుటుంబ సభ్యులకు అభయ ఆంజనేయ స్వామి సంపూర్ణ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సంప్రదించాలని భగవంతుని వేడుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద తీర్థ కార్యక్రమాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధుడికి అంత్యక్రియలు

### అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



కమలాపురం, మేజర్‌న్యూస్ : అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధుడికి అంత్యక్రియలు ఎర్రగుంట్ల మండలం,తిప్పలూరుగ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో గత ఆరు నెలల నుంచి అనాధ ఆశ్రమంలో ఉంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. ఈ వృద్ధుడు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు డాక్టర్ ఎన్ విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ మానవత్వం కలిగిన మాకు దైవానుగ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సురేంద్ర , బట్టల పుల్లయ్య ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం లో నేడు అనగా గురువారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు మండల ఏ.ఈ శ్రీనివాసులు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు వేముల మండల పరిధిలోని పలు గ్రామాల వ్యవసాయ విద్యుత్తు సరఫరాలో అంతరాయం వుంటుందని మబ్బు చింతలపల్లి, వేల్పుల, రాచుకుంటపల్లి, భూమయ్యగారిపల్లి మరి మెడికల్ కాలేజ్ పరిధిలో ఉన్న 33 కె.వి మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వ్యవసాయ మోటార్లకు సంబంధించిన విద్యుత్ సరఫరాను నిలిపివేయబతుందన్నారు.అయితే నివాస గృహాలకు మాత్రమే విద్యుత్ ఉంటుందని తెలిపారు.ఈ విషయాన్ని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

# క్షేత్రస్థాయిలో వరి పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం గ్రామంలో వరి పొలాలను పరిశీలించిన ఎం సరస్వతి. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వరి పంట వేసిన రైతులకు తగు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. వరి నాటేటప్పుడు ప్రతి రెండు మీటర్ల కి 30 సెంటీమీటర్లు కాలి బాటలు తీయాలి. గట్ల పైన పెరిఫెరల్ ప్లాంటేషన్ బంతి,, కంది, మొక్క జొన్న, సస్పేనియా వంటివి నాటుకోవాలని తెలిపారు. కాండం తొలిచె పురుగు, ఆకు ముడత పురుగుల నివారణకు ఎకరానికి 8 లింగాకర్షణ బుట్టలు, 10 నుండి 15 పక్షిస్తావురాలు పెట్టుకోవాలని తెలియజేశారు. నత్రజని ఎరువులను అధిక మోతాదులో వాడకూడదని తెలిపారు. వరి నారు కొసలు తుంచి నాటడం వలన బ్రౌన్ తొలిచపురుగు గుడ్లను పెట్టకుండా నివారించవచ్చని తెలిపారు. వాతావరణం లో వచ్చే విపరీత మార్పులను అధిగమించాలంటే ప్రకృతి వ్యవసాయమే శరణ్యమని సూచించారు, సుస్థిర వ్యవసాయానికి ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు లేని కారణంగా ప్రకృతి వ్యవసాయం వెనుక ఉన్న శాస్త్రీయతను అందరు గుర్తించాలని సూచించారు. మొక్కల పెరుగుదలకు ఉపయోగపడే ద్రావణాలైనా పంచగవ్య ఎకరానికి నాలుగు లీటర్లు పిలకలు పెట్టే దశలో ఒకసారి పిచికారి చేయాలి. సాధ్యమైనంతవరకు లేత వయసు ఉన్న నారును అనగా 25 రోజుల నుంచి 30 రోజుల లోపు నారును నాటుకోవాలని తెలిపారు. కలుపు నివారణకు విత్తిన లేదా నాటిన 8 నుంచి 10 రోజులకు పైరజో సల్ఫ్యూరాన్ ఎకరానికి 100 గ్రాములు చొప్పున 200 లీ. కలిపి పొలంలో పిచికారి చేయాలి. బిత్తినా లేదా నాటిన 15 నుంచి 20 రోజులకు ఎకరానికి బిస్ ఫైరీబాక్ సోడియం 10%ఎస్.సి 100 మి. లీ లేదా ట్రయ ఫోమెన్ 20% ఇతాక్సి సల్ఫ్యూరాన్ 10%డబ్ల్యుజి 60గ్రా, 250 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయడం ద్వారా గడ్డి వెడల్పాకు కలుపు మొక్కలను సమర్ధవంతంగా నివారించవచ్చు. కాండం తులసి పురుగు ఆకు ముడత నివారణకు లీటర్ నీటికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరాంత్ర నిలిప్రోల్ 0.3 ఎం ఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. చిరు పొట్ట దశలో ఎకరానికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4 జి గుళికలు 8 కార్బోఫురాన్ 3 జి గుళికలు 10 కిలోలు లేదా క్లోరాం త్ర నిలిప్రోలు 0.4జి నాలుగు కిలోలు వేసుకోవాలి. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఇందిరా దేవి మరియు రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : బహుజన టైమ్స్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీఎఫ్ స్టూడెంట్ ప్రొడక్షన్ ఫోర్స్ పైడేపల్లి కిషోర్ పిలుపునిచ్చారు. ఈ సం దర్భంగా పులివెందులలోని ఎస్పీఎఫ్ కార్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తారీఖున ఆలూరు పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్ ఎల్లార్తి రోడ్డు నందు మెగా జాబ్ మేళా నిర్వహించబడును ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి దాదాపు 60 పైచిలుకు కంపెనీలు పాల్గొంటున్నాయి పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ ఐటిఐ డిప్లమో బీటెక్ అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందగలరని బహుజన టైమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ తెలియజేశారు.

# వైవీయూ విద్యార్థులు ప్రజాకవులుగా సమాజంలోకి వెళ్లాలి

## విశ్రాంత ఆచార్యులు మేడిపల్లి రవికుమార్



కడప, ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : వైవీయూ విద్యార్థులు యోగిలా సమాజంలోకి వెళ్లకుండా ప్రజాకవులుగా సమాజంలోకి వెళ్లాలని తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం లో వేమన జయంతి మహోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 'వేమన తాత్విక చైతన్య యాత్ర' అధికారులు, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో పరిపాలన భవనం నుంచి మొదలై సైన్సు బ్లాక్ మీదుగా పులివెందుల కడప రహదారిపై నుంచి ప్రధాన ద్వారా నూతన పరిపాలన భవనం వరకు చేరుకుంది. విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వద్ద వేమన విగ్రహానికి బాధ్య ఉపకుల పతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ రెడ్డి, బాధ్య కులసచివులు ఆచార్య పుత్తా పద్మా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అన్నమయ్య సెనెట్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని అతిథుల జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఆచార్య మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ వేమన ప్రపంచం విస్తృతం, యోగిగా మార్చి ఒక చట్రంలోకి తీసుకువెళ్లడాన్ని, ఒక వర్గ తనవాడుగా చెప్పుకొనే ప్రయత్నంపై పెదవివిరిచారు. వేమనను అధ్యయనం చేయడం అంటే జీవితాన్ని అనుసరించడమన్నారు. తొలిసారిగా ఇతిహాసాలు, పురాణాలతో సంబంధం లేకుండా జీవితంలోని అంశాలను వేమన చెప్పారన్నారు. వేమన నాలుగు వందల ఏళ్ల కింద ఏ సామాజిక భావజాలాన్ని అయితే కోరుకున్నారో అది నేటికి నెరవేరలేదన్నారు. మనలోని బలహీనతలు, మౌఢ్యాలు మనల్ని మాట్లాడనీయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేమనది పుస్తకాల భాష కాదని తాత్వికతతో కూడిన సణుగుడు, గొణుగుడులే పద్యాలుగా వచ్చాయన్నారు. వేమన పద్యం తెలియని తెలుగువారు లేరని ఆయన పద్యాలు మనలో ఇంకిపోయాయని, అవి నాకోసమే పుట్టాయేమో అన్నంతలా మారిపోయాయన్నారు. జీవితంలోని వాస్తవికతను మన ముందుంచారన్నారు. ఆయన పద్యాల తొలిసారి గా ఇతిహాసాలు, పురాణాలతో సంబంధం లేకుండా జీవితానికి సంబంధించిన అంశాలను చెప్పారన్నారు. వేమనపై వీరశైవం ప్రభావం కనిపిస్తుందని, హేతువాదిగా కనిపిస్తారన్నారు. మూఢవిశ్వాసాలను తూర్పారబట్టిన విప్లవవాది వేమన అన్నారు. వేమన పద్యాలలో సాధారణమైనవి కాకుండా ఆలోచింప చేసేవి విద్యార్థుల సిలబస్లో ఉంచాలని ఆకాంక్షించారు. వేమన పద్యం నుంచి నానీలు పుట్టాయని, కూనలమ్మ పదాలలో వేమన ఉన్నారన్నారు. వేమన యోగి కాదని జీవింలోని వాస్తవికతను మన ముందుంచిన వారని విశ్లేషించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కె. కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేమన పద్యాల్లో మానవ పరిణామ క్రమం కనిపిస్తుందన్నారు. అస్పృశ్య తను తొలగించేలా, మూఢనమ్మకాలు చీ కొట్టేలా, సర్వమానవాళి ఒకటే నన్న తలంపు తెచ్చేలా ఆదర్శంగా ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థి వేమన పద్యాలలోని మూలాలను గ్రహించి అందుకు అనుగుణంగా నడుచుకోవాలని, సమాజాన్ని నడిపించాలన్నారు.. ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ వేమన పద్యాలు సామాన్యుల నాలుకలపై నాట్య మాడుతాయన్నారు. మహకవి, ప్రజా కవి, సంఘ సంస్కర్త వేమన అన్నారు. వేమన పద్యంలోని సారాన్ని విద్యార్థులు గ్రహించాలని కో రారు. కులసచివులు ఆచార్య పుత్తా పద్మ మాట్లాడుతూ శతాబ్దాలు గడుస్తున్నా వేమనను గుర్తు చేసుకుంటున్నామంటే ఆయన ఈ సవ నాజంలో మానవత్వాన్ని నెలకొల్పే దిశగా పద్యాలు ఇచ్చారన్నారు. సామాన్యుడి భాషలో గురునానక్, తుకారాం, మీరాబాయ్, వీరబ్రహ్మం, వేమన లు సామాన్యుల పరిభాషలో రాశారన్నారు. ఆచార్య మేడిపల్లి రవికుమార్ ను తెలుగు శాఖ అచార్యులు ఎన్. ఈశ్వరరెడ్డి సభకు పరిచయం చేశారు. విద్యార్థులు వేమన భావజాలా న్ని సమాజంలోకి తీసుకువెళ్లే వారధులవ్వాలన్నారు. అనంతరం కీలకోపన్యాసకులు ఆచార్య మేడిపల్లి రవికుమార్ను విశ్వవిద్యాలయం తరఫున సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. సభ ప్రారంభంలో సహ ఆచార్యులు డా. అనూ ప్రసన్న అతిథులను వేదిక మీదకు ఆహ్వానించగా, ముగింపు సందర్భంగా సహ ఆచార్యులు డా. సుభోష్ చంద్ర వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, ఆచార్యులు, సహ, సహాయాచార్యు లు, అకడమిక్ కన్సల్టెంట్లు, స్కాలర్లు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# హైస్కూల్ ప్లస్‌లను కొనసాగించాలి

## స్కూల్ అసిస్టెంట్లకు న్యాయం చేయాలి.
## ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి




కలసపాడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో కొనసాగుతున్న హైస్కూల్ ప్లస్ లను కొనసాగించి, అందులో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు న్యాయం చేయాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కలసపాడులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో 292 ఉన్నత పాఠశాలల యందు ప్లస్ టూ తరగతులను నిర్వహిస్తున్నారన్నారు. అందులో సుమారు 1850 మంది స్కూల్ అసిస్టెంట్లు ఒక అదనపు ఇంక్రిమెంట్ తో పిజిటి లుగా పనిచేస్తున్నారన్నారు.ఇపుడు ప్లస్ టూ లను రద్దు చేస్తే గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు డ్రాపవుట్లుగా మారి ఉన్నతవిద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు.అదే విధంగా ఈ ప్లస్ టూ పాఠశాలల యందలి పిజిటిల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కెజిబివిలు,గురుకులాలు,మోడల్ స్కూళ్లు అన్నింటిలో ప్లస్ టూ కొనసాగుతున్నపుడు ఉన్నతపాఠశాలల యందు కొనసాగిస్తే తప్పేంటన్నారు.ప్లస్ టూ పాఠశాలలకు మౌళికసదుపాయాలు కల్పించడంతో పాటు రెగ్యులర్ టీచర్లను నియమించాల్సింది పోయి మూసివేస్తామనే ఆలోచనను విరమించుకోవాలన్నారు.అదే విధంగా ప్రాథమికోన్నత పాఠశాలలను కూడా ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేస్తే ఫరవాలేదు కానీ, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో ప్రాథమికపాఠశాలగా డీగ్రేడ్ చేస్తామనడం, ఒకవేళ కొనసాగించినా ఎస్జీటీలతో బోధన సాగిస్తామనే ఆలోచన సబబు కాదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, మండలశాఖ అధ్యక్ష ప్రధాన ఆర్థికకార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్వీ.ప్రసాద్, కె.బాలచెన్నయ్య, జిల్లా కౌన్సిలర్ ఎం.బాలరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తూనికల కొలతల శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు





మైదుకూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు ప్రొద్దుటూరు మైదుకూరు మండలాలలో తూనికల కొలతల శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు చేస్తున్న కమిషన్ ఏజెంట్లు పైన విస్తృతంగా తనిఖీలు చేశారు. వరి నూగులు కొనుగోలుదారులపై తనిఖీలు చేయగా ఒక మూటకు 77 కేజీల నుంచి 78 కేజీలు ఉండడం గమనించారు. సంచి నందు 75 కేజీలు ఉండాల్సినవి రెండు మూడు కేజీలు ఎక్కువగా ఉండడం గమనించి ఎక్కువ ఎందుకు ఉన్నాయని ప్రశ్నించగా రైతు కమిషన్ ఏజెంటు మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం మరియు తేమ మరియు మట్టి శాతం ఉంటుందని ధాన్యాన్ని బట్టి కేజీ నుంచి రెండు కేజీలు ఎక్కువగా రైతుతో మాట్లాడి తీసుకుంటున్నామని తెలియజేశారు. స్టాంపింగ్ లేని కాటాల వాడుతున్నందున రెండు కేసులు నమోదు చేశామని, ఎరువులు దుకాణాలు పరిశీలించి ఒక ఎరువుల దుకాణంలో బరువు తక్కువగా ఉన్న ఎస్ ఎస్ పి పైన ఒక కేసు నమోదు చేశామని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ రెడ్డి గారు తెలియజేశారు. ముందుగా ఒప్పందం చేసుకున్న బరువు కంటే ఎక్కువ ధాన్యాన్ని కమీషన్ ఏజెంట్లు తీసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రైతులు ఎరువులు కొనేముందు బరువును సరిచూసుకొని కొనవాల్సిందిగా తెలియజేశారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మొక్కజొన్న రైతులకు అవగాహన

## మండల వ్యవసాయాధికారి జాకిర్ షరీఫ్ పిలుపు




కలసపాడు, మేజర్ న్యూస్: మండలం కేంద్రమైన కలసపాడు గ్రామం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వార ప్రతి రైతు వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సలహాలను స్వీకరించి అనేక లాభాలు పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ జాకీర్ షరీఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలసపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల రైతులకు మొక్కజొన్న పంటల యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు మెలుకువలు తెలియ చేయడం జరిగింది. కత్తెర పురుగు నివారణ చర్యలు :రసాయన మందులను పిచికారి చేసేప్పుడు ఉదయం సమయంలో లేదా సాయంత్ర సమయాల్లో మాత్రమే చెయ్యాలి పంట తొలి దశలో 1 లీటర్ నీటిలో 5 మీ.లీ వేపనునే కలుపుకొని పిచికారి చేసుకోవాలి తర్వాత దశలలో 1 లీటర్ నీటిలో 3 మీ.లీ స్పెనోశాడ్ లేదా ఇమమెక్టిమ్ బెంజోయేట్ 4 గ్రాములు 1 లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చెయ్యాలి.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పీ గురు లక్ష్మి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## పెద్దల మాటలు విని సజ్జనులై మెలగాలి



**రాజంపేట రూరల్,మేజర్న్యూస్ :** అనుభవజ్ఞులైన పెద్దలు చెప్పిన మాటలు విని ప్రతి ఒక్కరూ సజ్జనులై మెలగాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్యాత్మిక ఉపన్యాసకులు విద్వాన్కొత్తనరసింహులు పేర్కొన్నారు. మండలంలోని నారపురెడ్డిపల్లి శ్రీకృష్ణ మందిరంలో జరుగుతున్న తితిదే ధార్మిక కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజైన బుధవారం ఆయన మహాభారతం ఉద్యోగ పర్వంలోని శ్రీకృష్ణ రాయబారం అనే అంశంపై ఆయన ఉపన్యాసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయబార సమయంలో కృష్ణ పరమాత్ముడు ఎన్ని విధాలుగా చెప్పినా రాజైన దుర్యోధనుడు వినకుండా మూర?ంగా ప్రవర్తించిన కారణంగా కురువంశవినాశనానికికారకుడయ్యాడని ఆయన పేర్కొన్నారు. ఉత్తమమైన ధర్మము నిర్మలమైన సత్యము పాడైపోతున్న సందర్భంలో వాటిని రక్షించే శక్తిఉన్నప్పటికినీకూడా ఎవరైతే అశ్రద్ధ చేస్తారో అది వారికి హానికరమవుతుందని ఆయన సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత బోధకులు నాగసరాల నారాయణ, గ్రామస్తులు రాజేశ్వరమ్మ, రాజగోపాల్ నాయుడు, వీరయ్య, శివయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.



# ప్రజలకు ఉచిత వైద్యాన్ని దూరం చేస్తున్న కూటమి సర్కార్

– మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె ప్రజలకు అన్యాయం జరిగితే రోడ్డు ఎక్కడానికి వెనుకాడబోమని వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రకటించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రి ఎదుట సిపియం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రెండవ రోజు రిలే దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లె పట్టణానికి వైద్య సేవలు అందించడంలో ఎంతో ఘనచరిత్ర ఉందని గుర్తు చేశారు. ఆనాడు క్షయవ్యాధికి ఆరోగ్యవరం కేంద్రంగా అందుతున్న వైద్యసేవలు ఎంతో ఖ్యాతి గాంచాయన్నారు. ఈ నేపథ్యంలోనే గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో మెడికల్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల మంజూరు చేస్తే అందులో మదనపల్లి కూడా ఉందన్నారు. ఇందులో భాగంగానే ఆరోగ్యవరం వద్ద ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కూడా ప్రారంభించడం జరిగిందని వివరించారు. అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిగా మార్చడం జరిగిందని స్పష్టం చేశారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మెడికల్ కళాశాల నిర్మాణ పనులు ఆపివేసి కార్పొరేటర్ రంగానికి కట్టబెడుతూ ప్రయివేటు పరం చేయడానికి లోలోపల కుట్ర జరుగుతోందని విమర్శించారు.




ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిని ప్రైవేటు పరంచేసే చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజలపై భారం మోపే విధానాలు మానుకొని యధావిధిగా పేదలకు ఉచిత వైద్య సేవలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే దీక్ష శిబిరంలో ఇచ్చిన హామీలు రానున్న నెలరోజుల్లోపు అమలు చేయాలనీ కోరారు. అది అమలు కానీ పక్షంలో అందరితో కలుపుకొని ఆందోళన కార్యక్రమాలకుశ్రీకారంచూడతామనిప్రకటించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ఈశ్వర్నాయక్,అనంతమునిశేఖర్, ఆంజనేయులు, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,సీఐటియుసిడివిజన్ కన్వినర్ జి.కృష్ణమూర్తితోపాటు పలువురు పాల్గొన్నారు.